


# ప్రజాజ్యోతి

ఖమ్మం

శుక్రవారం 1-3-2024 పేజీలు : 6


## మార్చి 3 చలో ఖమ్మం

## ఆల్ ఇండియా మహాసభలు

# విజయవంతం చేయండి



**కూసుమంచి పిబ్రవరి29 ప్రజా జ్యోతి**

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ఆర్. ఐ. విప్లవ పార్టీల ఆలిండియా మహాసభలు మార్చి 03న భారీ బహిరంగ సభ 4.5 తేదీలలో మహాసభల ను విజయవంతం చేయాలని గురువారం కూసుమంచి మండల సెంటర్లో మైక్ ప్రచారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ బందెల వెంకయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకుడు శివలింగములు మాట్లాడుతూ దేశంలో సిద్ధాంతం పేరుతో విప్లవకారులు తప్ప ఐక్యమయ్య పరిస్థితి లేదని. రానున్న రోజుల్లో విప్లవకార్లంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే మూడు విప్లవ పార్టీల ఐక్యత ఆల్ ఇండియా మహాసభలు జరుపుకోవాలని అవసరం ఏర్పడిందని వారన్నారు. చౌటపల్లి. నరసింహుల గూడెం. గైగోల్లపల్లి. పాలేరు. జుజులరావుపేట. గట్టు సింగారం. జక్కేపల్లి. పెరక సింగారం. ముత్యాల గూడెం. చేవమ్మ. కేశవపురం. జీల చెరువు. అగ్రహారం. నేలపట్ల. కేశవపురం. గోపాలరావుపేట. పోచారం. నాయకన్ గూడెం తదితర గ్రామాలలో చలో ఖమ్మం విజయవంతం చేయాలని ప్రచారం చేయడం జరిగినది. మార్చి 03 మధ్యాహ్నం నాలుగు గంటలకు డిగ్రీ కాలేజీ నుండి పెవిలియన్ గ్రౌండ్ వరకు భారీ ప్రదర్శన. ఐదు గంటలకు భారీ బహిరంగ సభ జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల నాయకులు రాథోడ్ మచ్చు నాయక్, కొమ్ము రోశయ్య, నలగాటి ఆశయ. నలగాటి మైసయ్య. సుంచు రాములు. నావిలే రవి. జగన్. చెరుకుపల్లి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని

# ఒక్క సీటు గెలవనీయబోం

భద్రాద్రి కొత్తగూడెం: బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి తీరుతామని.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ రాజ్యం అన్నారు. గురువారం నాడు కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వ దోపిడీ, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 4 హామీలను అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి హామీలో భాగంగా ఉచిత బస్సు, రూ.10 లక్షల మెడికల్ బీమా, రూ.500 గ్యాస్, రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. మూడు నెలల్లో 25 వేల ఉద్యోగాలు, మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ వేశామని చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం, పేపర్ లీకేజీలు లేని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల వైఫల్యాలపై శ్వేతపత్రాల్లో అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వ అవినీతిని బహిరంగ పరిచామని అన్నారు. తాము కాళేశ్వరం వెళ్తే కేసీఆర్ దుర్భాషలాడారని.. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం



సీఎం సహా ప్రతి మంత్రి అందుబాటులో ఉంటామని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తారని.. ప్రధాని పదవి చేపడతారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఖమ్మం వైద్య కళాశాల రాష్ట్రంలోనే

# నెంబర్ వన్‌గా ఉండాలి

**నిర్మాణ సంస్థను ఆదేశించిన**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి**

గురువారం ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావుని కలిసి, ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే మెడికల్ కళాశాలలో మొదటి విద్యా సంవత్సరము ఆరంభించబడినందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచే యాలని, అదే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.

**మిగతా 2లో...**

# బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

**- తాజాగా 59వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ లోకి - మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన లలితా రాణి**

**ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి.**

ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతూ వస్తున్నాయి. తాజాగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలితా రాణి మంత్రి పొంగులేటి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దానవాయిగూడెం పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు మరో వంద కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరాయి. వీరికి మంత్రి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.



## కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ డి మధుసూదన్



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి:**
కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పెండింగ్ కోర్టు కేసులపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి టైం బాండ్ కేసులు, డైరెక్షన్స్, ధిక్కార, రిట్ పిటిషన్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. రిట్ పిటిషన్లపై సరైన కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. టైం బాండ్ కేసులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డైరెక్షన్ మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసుల పరిష్కారం పై వారం వారం సమీక్ష చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిపివో హరికిషన్, డిఇఒ సోమశేఖరశర్మ, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశిష్ట స్పందన



**ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి**
ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘం భవనంలో ఐఎన్టియుసి డిస్ట్రిక్ సెక్రెటరీ గజ్జి సూర్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిఎస్సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యానికి దృష్టిలో పెట్టుకుని రిజిస్టర్డు చేసుకున్న నిర్మాణ రంగ కార్మికులందరికీ సంపూర్ణ ఆరోగ్య సంక్షేమం కల్పిస్తున్న గౌరవనీయులైన శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు . కావున ప్రతి ఒక్క కార్మికులు ఉపయోగించుకోవాలని కోరారు . ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఊపిరితిత్తుల , గుండె పనితీరు మరియు వ్యాధిని ముందుగానే కనిపెట్టవచ్చు అని అన్నారు . ఇంత మంచి కార్యక్రమాన్నినిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. షుగర్ , థైరాయిడ్ , విటమిన్ డి , ఊపిరి తిత్తులు, కిడ్నీ, లివర్, గుండె, బ్లడ్ గ్రూపింగ్, క్యాన్సర్, ఎలర్జీ వీటితోపాటు 54 రకాల పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి అమాలి సంఘం పట్టణ అధ్యక్షులు కలవెల్లి వీరభద్రం, ఎల్లయ్య, గురవయ్య, బాబు, నాగేశ్వ రావు, రాంప్రసాద్, క్యాంపు కోటేటర్ అశోక్ కుమార్, గోపి, పద్మ, ప్రసన్న, సీమ, శ్రీలత, రిజ్వాన, లావణ్య, మాధవి , ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వైద్య కళాశాల రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండాలి

### నిర్మాణ సంస్థను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి**
గురువారం ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావుని కలిసి, ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే మెడికల్ కళాశాలలో మొదటి విద్యా సంవత్సరము ఆరంభించబడినందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని, అదే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని, కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కళాశాల భవనము వసతి గృహము, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టుచున్నామని సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్, ఖమ్మంని సంప్రదించి, భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ భోధన సిబ్బంది వసతి గృహాలు, మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు, వీటన్ని%శీ%టినీ పరిగాణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థల వైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని, రాష్ట్రంలోని ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని నిర్మాణ సంస్థ ని ఆదేశించడం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం పాత కమిటీని రద్దుచేసి నూతనంగా ఎన్నికలు పెట్టాలి

### సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బోయినపల్లి రామారావు గౌడ్




**ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి.**
ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బోయినపల్లి రామారావు గౌడ్ మాట్లాడుతూ యం.డి.అబ్దుల్ హకీం తన ఉద్యోగ బాధ్యతల నుండి సస్పెండు అయినా కూడా సంఘ సభ్యులకు తెలియకుండా తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులుగా కొనసాగినారని ప్రధాన కార్యదర్శి అయిన డి. వేణుగోపాల్ ను తనకు తానుగా రాజీనామా చేసే విధముగా ఒత్తిడి చేసి జిల్లా కార్యవర్గ సభ్యులకు తెలియకుండా తనకు అనుకూలమైన వ్యక్తి అయిన టి.పంతులు ను ప్రధాన కార్యదర్శిగా నియమించారని , జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి, పంతులు నియమించుటంలో అబ్దుల్ హకీం తప్పు చేసారని ప్రశ్నించిన కారణంగా బి. రామారావు ను అసోసియేట్ అధ్యక్షులను పదవి నుండి మరియు సాధారణ సభ్యత్వం నుండి తొలగించారని , ప్రశ్నించిన ప్రతి కార్యవర్గ సభ్యులను తొలగిస్తూ వారి స్థానములలో క్రొత్త వారిని నియమించుటం సంఘ బైలాలకు వ్యతిరేకముగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు . దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘములోని ముఖ్య సభ్యులను అనధికారికముగా తొలగించి క్రొత్త వారిని ఏకపక్షముగా నియమించుట మరియు సంఘ సభ్యులు కాని వారిని సంఘ భవనములోనికి అనుమతించి సంఘ సభ్యులకు స్వేచ్ఛ లేకుండా చేయుట మరియు సంఘము యొక్క ధనమును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు . యం.డి.అబ్దుల్ హకీం చేసే సంఘ వ్యతిరేక కార్యక్రమాలను ఖండిస్తూ ఉమ్మడి జిల్లాలో సమావేశములు అనగా ది: 18-02-2024న కొత్తగూడెం మరియు భద్రాచలంలో మరియు ది 25-02-2024న ఖమ్మం డివిజన్లలో మీటింగులు పెట్టి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న యం.డి. అబ్దుల్ హకీం ను సంఘం నుండి తొలగించుటకు అవిశ్వాస తీర్మానములు పెట్టి (జనరల్ బాడీ) సాధారన సభ్యుల యొక్క అభిప్రాయములతో కూడిన సంతకాలు సేకరించి రాష్ట్ర సంఘ అధ్యక్షుల వారికి సమర్పించి ప్రస్తుతము ఉన్న జిల్లా అధ్యక్షులను తొలగించి అతి త్వరలో జిల్లా సంఘమునకు బైలాను అనుసరించి ఎన్నికలు జరిపించేందుకు తీర్మానాలు చేయడమైనదని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు విజేకే మూర్తి , గౌరవ అధ్యక్షు కే వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు గడ్డం రాములు , ప్రధాన కార్యదర్శి దాసరి వేణుగోపాల్ , కోశాధికారి ఎస్సీ ప్రసాద్ , టౌన్ ప్రెసిడెంట్ ఎల్ గంగన్న లు పాల్గొన్నారు.

# లచ్చగూడెం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ..మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్కగారి ద్వారా మంజూరైన 19 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో.. చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, లచ్చగూడెం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో... చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవింద రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, బీసీ సెల్ అధ్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు,ఆవుల నాగేశ్వరరావు, లచ్చగూడెం %వఱ% సర్పంచ్ గొడుగు రమేష్, మాజీ వార్డు సభ్యులు కృష్ణవేణి,సావిత్రి ,మాధవరావు గ్రామ సభ్యులు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, శ్రీరాముల నాగేశ్వరరావు, జంపాని లక్ష్మయ్య,కొప్పెర రాంబాబు,కన్నెబోయిన రామారావు, లింగనబోయిన రామకృష్ణ,వాడపల్లి రమేష్,అప్పన రామచంద్రయ్య, మేకపోతుల శివ. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తిపన్నుపై వడ్డీ 90% రాయితీని ప్రకటించిన ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి




ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రెవిన్యూ మేళా (%=వజవఅబవ వీవశ్రీఖ%)ప్రతి సోమవారం, గురువారం నగర పాలక సంస్థ నందు ఇంటిపన్నుల హెచ్చుతగ్గులు మరియు పంపుపన్నుల ( వాటర్ టాక్స్) పేరు మార్పులు చేర్పులు గాని ఉన్నాయెడల రివిజన్ పిటిషన్ మరియు డోర్ నెంబర్ కరెక్షన్ ( సవరణ ) వంటి వాటిని దరఖాస్తు చేసుకోవచ్చు ఈ దరఖాస్తులన్నీ వారం రోజుల్లో పరిష్కరించబడతాయని కమిషనర్ గారు తెలియజేయడం జరిగినది.అదేవిధంగా 2022-2023 వరకు బకాయి ఉన్న ఆస్తి పన్ను పై విధించిన మొత్తం వడ్డీ పై 90% మాఫీ చేయబడింది. ఈ సదవకాశాన్ని ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఉంటున్నటువంటి ప్రజలందరూ వినియోగించుకోగలరని అన్నారు

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 29– ఏన్కూర్

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఏన్కూర్ గ్రామానికి చెందిన సత్యం 45 అనే వ్యక్తి బహిర్భూమికి వెళ్లి నీటిలో పడిపోయాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. అప్పటికే సత్యం మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం హాస్పిటల్‌కు తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకుఎస్సై బాదావత్ రవి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 29 – ఏన్కూర్

ఈ నెల మూడో తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం.పీ.పీ ఆర్.ఎం వరలక్ష్మి కోరారు. గురువారం స్థానిక రైతు వేదిక నందు జరిగిన సన్నహాక సమావేశంలో



ఎం.పీ.పీ మాట్లాడుతూ మండలంలో 0, నుండి 5, సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆదివారం పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఇందుకుగాను 19 కేంద్రాలు,రెండు రూట్లు,ఒక మొబైల్ టీం, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటిసి బాదావత్ బుజ్జి, డాక్టర్ రాములు, మౌనిక ,ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, ఏ.పి.ఎం హరినారాయణ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## లెక్చరర్ గా పదోన్నతి పొందిన ఉషారాణి

ప్రజాజ్యోతి ఫిబ్రవరి 29 – ఏన్కూర్



ఏన్కూరులోని కస్తూరిబా బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఉషారాణి, జూనియర్ లెక్చరర్ పోస్టుకు ఎంపిక అయ్యారు. తొలుత ఉషారాణి 2011 లో ఎర్రుపాలెం కస్తూరిబా విద్యాలయంలో టీచర్ గా పనిచేసి, 2013లో చింతూరులోని కస్తూరిబా విద్యాలయంలో కాంట్రాక్టు బేసిక్ న, స్పెషల్ ఆఫీసర్ గా పని చేశారు. 2014లో టేకులపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గా, 2020 నుంచి ఏన్కూరులోని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్నారు. ఈనెల 2న హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్ నియామక పత్రాన్ని అందుకోనున్నారు. లెక్చరర్ గా ఎంపికైన ఉషా రాణిని పలువురు అభినందిచారు.

# ముదిగొండ మండలంలో నేడు డిప్యూటీ సిఎం భట్టి పర్యటన



**ముదిగొండ, ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి)** మధిర ఎమ్మెల్యే,రాష్ట్ర డిప్యూటీ సిఎం,ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క నేరుగా హైదరాబాదు నుండి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ముదిగొండ మండలంలోని సితారాంపురం, కట్టకూరు,మేడేపల్లి,గోకినేపల్లి వెంకటాపురం ముదిగొండ గ్రామాల్లో శు క్రవారం పర్యటించనున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆయన లాంచనీయంగా శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ముదిగొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లెట్ బాబు నివాసంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులతో మాట్లాడతారు. మూడు గంటలకు ముదిగొండలో అధికారులతో మాట్లాడి,భట్టి పర్యటన ముగించుకొని సాయంత్రం 6:30కి,హైదరాబాదు ప్రగతి భవన్ కు చేరుకోనున్నారు. కాగా ఆయన మధిరలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి మూడో నెల నడుస్తున్న క్రమంలో డిప్యూటీ సిఎం పదవి హోదాలో మల్లు భట్టి విక్రమార్క తొలిసారిగా ముదిగొండ మండల పర్యటనకు రావటం విశేషం.

# పెండింగ్ వేతనాలు ఎమ్మటే చెల్లించాలి





**చింతకాని.ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి** చింతకాని. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్.. వేతనాలు చెల్లించాలని ఇతర దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలని కోరుతూ.. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు%ఎ% అప్పారావు ఆధ్వర్యంలో చింతకాని మండలం ఎం డివో. ఎం పి ఓ గార్లను కలసి వినతి పత్రం సమర్పించగా సానుకూలంగా స్పందిస్తూ తమ పరిధిలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని విధానపరమైన సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులుపడిశాల గోపి. సీతారాములు. ఎస్ కే భాష. సాహెబ్ చెరుకుపల్లి కొండలు సైదులు మండల కమిటీ ఆర్గనైజం సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా బ్లాస్టింగ్ చేస్తున్న కంప్రెసర్ ట్రాక్టర్ సీజ్

**- డిటోనేటర్స్ 10,జిలెటిన్ 80 తోపాటు,బైండింగ్ వైరు పోలీసులు స్వాధీనం**

**- ముగ్గురుపై కేసు నమోదు - ఎస్ఐ గజ్జెల నరేష్**

**ముదిగొండ, ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి)** మండలపరిధిలో కమలాపురం గ్రామ సమీపాన కొమరాజుల అనిల్, వెంకటేష్,ఎం తిరుపతిరావు అనే ముగ్గురు వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా,కంప్రెసర్ ట్రాక్టర్‌తో బ్లాస్టింగ్ చేయటానికి వెళ్తున్న ట్రాక్టర్ తోపాటు,డిటోనేటర్స్10,జిలెటిన్ 80,మేకర్ బాక్స్ రెడ్ వైరు బండిల్ తోసహా ఎస్సై గజ్జెల నరేష్ గురువారం సీజ్ చేసి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు నిందితులను అదుపులో తీసుకోవాగా,వెంకటేష్ అనే నిందితుడు పరార్లో ఉన్నారని,ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి నరేష్ తెలిపారు.



## పిఎం కిసాన్ ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు

**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర**

కూసుమంచి ఫిబ్రవరి29 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర కూసుమంచి మండల ఏఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్ లోని ఈ కేవైసీ మరియు ఎన్ పీసీఐ పెండింగ్ ఉన్న రైతులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ప్రతి మంగళ మరియు శు క్రవారాలలో రైతు వేదికలలో ఏఈవోలు రైతులకు శిక్షణ కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. పంట నమోదు ఇంకా ఏమైనా మిగిలి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కూసుమంచి లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఏర్పాటు చేయబడిందని, త్వరలో విసి యూనిట్ ప్రారంభోత్సవం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాముడుగు వాణి ఏఈవోలు పాల్గొన్నారు.



# స్నానాల లక్ష్మీపురం శివాలయాన్ని అభివృద్ధి చేయాలి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి**

వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో ఆలయ అభివృద్ధి పై, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం 5.28 ఎకరాలలో ఉందన్నారు. ప్రధాన దేవాలయం, కమ్యూనిటీ హాల్, రెండు చిన్న దేవాలయాలు, బ్రిడ్జి, పల్లె ప్రకృతి వనం, వేస్టేజ్ షేడ్ లు ఉన్నట్లుఆయన అన్నారు. ప్రస్తుతం కాంపౌండ్ వాల్, అభిషేక మండపం, వేదిక, డార్మిటరిలు, స్నానాల గదులు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలన్నారు. పార్క్ ఏర్పాటుచేసి, సుందరీకరణ పనులు చేయాలన్నారు. నేచురల్ షెడ్లు, పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం బెంచీలు, ఐమాస్ లైట్లు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ అప్రోచ్రోడ్ ను అభివృద్ధి పర్చలన్నారు. పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తి



చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులను తీర్థాల దేవాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణం శివరాత్రి లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, దేవాదాయ శాఖ ఇఇ కె. దుర్గాప్రసాద్, ఏఇ బివి. రమణ, స్థపతి పి. గణేషన్, ఈవో హరి చంద్రశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిఇఓ ఫోరమ్ క్యాలెండర్ను ఆవిష్కరించిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్



**ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజాజ్యోతి**

డి.ఈ.ఓ ఫోరం క్యాలెండర్ 2024 ను ఆవిష్కరించిన టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ఈ రోజు టీఎన్జీఓ యూనియన్ ఖమ్మం జిల్లా అద్వర్యం లో విద్యాశాఖ ఫోరమ్ కాలమని ని జిల్లా విద్య శాఖ అధికారి సోమశేఖర శర్మగారితో కలిసి ఆవిష్కరించిన టీఎన్జీఓ ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్. సాగర్ లు నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ రోజు ఐ డి ఓ సి లోని విద్యా శాఖ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు మహమ్మద్ యూసఫ్,నగేష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.వి.ఎస్. ప్రసాద్,ల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చుంచు వీరనారాయణ ,మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న ,హాస్పిటల్ ఫోరమ్ కార్యదర్శి హబీబ్ ,టీ ఎన్ జీ ఓ జిల్లా మరియు ఐ డీ ఓ సి బాధ్యులు ,వై. శ్రీనివాసరావు, సైదులు దేవేందర్, కార్యాలయం సూపరిటెండెంట్ చావాశ్రీనివాస్రావు ,ధన,జి.స్వర్ణలత, శశికుమారి, శ్రీదేవి ,జరీన, సునీత సత్యం ,కే.వి.రామారావు ,నందకిశోర్,షకీల్ అహ్మద్, జీలాని ,రెహమాన్, కిరణ్ కుమార్ , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే ఎంపీ టికెట్ ఇవ్వాలి

## మొక్క శేఖర్ గౌడ్



కల్లూరు ఫిబ్రవరి 29(ప్రజా జ్యోతి): ఖమ్మం జిల్లాకి చెందిన వ్యక్తులకే కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మాత్రమే ఎంపీ టికెట్ ఇవ్వాలని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అన్నారు.గురువారం కల్లూరు లో జరిగిన విలేకరులు సమావేశంలో మాట్లాడుతు ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ అన్ని విధాల ఇబ్బందులు పాలైన కాంగ్రెస్ నాయకులు చాలామంది ఉన్నారని,అటువంటి వారిని గుర్తించి పార్లమెంట్ టికెట్ ఖమ్మం జిల్లా వారికే ఇవ్వాలని బయటి నుంచి వచ్చిన వారికి టికెట్ ఇవ్వద్దని నామినేటెడ్ పోస్టుల్లో కిసాన్ కాంగ్రెస్ సముచిత స్థానం ఇవ్వాలని బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన రైతు వ్యతిరేక ప్రజావ్యతిరేక విధానాలపై కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరంతరం పోరాటం చేశారని,వారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని,మతతత్వ విధానాల అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఈసారి గద్దె దించాలని ఢిల్లీలో పంజాబ్లో హర్యానాలో ధర్నా చేస్తున్న రైతులపై కాల్పులు జరపడం అమానుష్యని మరణించిన శుభకరన్ సింగ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేయాలని బిజెపి దురుద్దేశాన్ని తిప్పి కొట్టాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఢిల్లీలో రైతులకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీమలదారి గోపి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి మండల కిసాన్ కాంగ్రెస్ నాయకులు గోసు వెంకటకృష్ణ మండల కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముత్యాల కిరణ్ రెడ్డి రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచికలు ఏర్పాటు చేయండి

## అధ్యక్షులు గుద్దేటి రమేష్



ఖమ్మం ఫిబ్రవరి 29 ప్రజా జ్యోతి. ఖమ్మం ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మిత్రుల బృందం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పూనుకోలు నీరజ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ రోడ్డుకు ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేయటం వల్ల ప్రెస్ క్లబ్ కు వచ్చే బాధితులకు, %×హీూ% హాలుకు వచ్చే అతిధులకు, అదేవిధంగా ప్రాథమిక పాఠశాల మామిళ్ళ గూడెం స్కూల్ లో పబ్లిక్ పరీక్షలు రాసే అభ్యర్థుల కు సులువుగా అడ్రస్ తెలిసేందుకు సూచిక బోర్డులు ఎంత ప్రయోజనకరంగా ఉంటాయని మేయర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీనికి ఆమె వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే ప్రెస్ క్లబ్ రోడ్డుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె ఇచ్చారు.

# నిత్యం ప్రజల కోసమే...

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించిన కొండా గోపి



**చింతకాని ఫిబ్రవరి 29( ప్రజాజ్యోతి)**

ఖమ్మం టూ బోనకల్ ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువకుడు గుంటలు గుంటలుగా ఏర్పడిన రోడ్డు వలన ద్విచక్ర వాహనం అదుపుతప్పి గాయాల పాలయ్యాడు. అటువైపుగా వెళు తున్న చింతకాని మండల బిజెపి యువమోర్చా అధ్యక్షుడు కొండా గోపి గాయాల పాలైన యువకుని దగ్గరుండి అంబులెన్స్ ఎక్కించి ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించి, చింతకాని మండలం సబ్ ఇన్స్పెక్టర్ నాగులు మీరా గారికి సమాచారం అందించడం జరిగింది. గాయాలు పాలైన యువకుడు విజయవాడ నుండి ఖమ్మం కు వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. వారి తల్లిదండ్రులు మరొక ద్విచక్ర వాహనంపై ముందు వెళ్తుండగా, కొడుకు మరొక ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై కొండా గోపి స్పందిస్తూ ఈ సమస్యపై పలు విధాలుగా ఎన్నోసార్లు గత ప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని, ఇలాంటి ప్రమాదాలు ఇంకా ఎన్నో చూడాల్సి వస్తుందని ఇకనైనా అధికారులు స్పందించి త్వరగా ప్యాచి వర్క్ లు కాకుండా, 4లైన్లు వేయాలని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

